## క్లుప్తంగా

### హోలీ ఆర్మీ ఫెలోషిప్ వార్షికోత్సవం



మండవల్లి: హోలీ ఆర్మీ ఫెలోషిప్ 19వ వార్షికోత్సవం పురస్కరించుకుని ముద్రబోయిన అబ్రహం సమాధి వద్ద మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పూలమాల వేసి గురువారం సాయంత్రం నివాళులర్పించారు. గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ వీర్రాజు, పార్టీ నాయకులు మెండా సురేష్, గుడివాడ బాబి తదితరులు పాల్గొన్నారు.



● మండవల్లి హోలీ ఆర్మీ ఫెలోషిప్ 19వ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ గురువారం సాయత్రం పాల్గొని ముద్రబోయిన అబ్రహ సమాధి వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు.

### సకాలంలో పింఛన్లు పంపిణీ చేసిన వారికి సర్టిఫికెట్లు

పామర్రు: ఒకటో తేదీన అవ్వా తాతలు, దివ్యాంగులు, వితంతువులకు పెన్షన్‌ను సకాలంలో పంపిణీ చేసిన 10 మందికి సర్టిఫికెట్లను అందజేశామని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేసి తర్వాత సర్టిఫికెట్లను గురువారం అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలోని 17 సచివాలయాల నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చిన 10మందిని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శ్రీనివాసరావు, రమాదేవి, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్‌సభ్యులు ఎండీ హస్మతుల్లా, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అధ్వానంగా గాంధీ ఆశ్రమ రహదారి

మండవల్లి: గాంధీ ఆశ్రమ రహదారి అధ్వానంగా మారింది. విజయవాడ–భీమవరం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి గాంధీ ఆశ్రమానికి వెళ్లే రహదారి గోతులతో అస్తవ్యస్తంగా కనిపిస్తోంది. చినుకు పడితే ఆశ్రమానికి వెళ్లడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

### పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం



మండవల్లి: మండలంలోని పెరికెగూడెంలో స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరుమాళ్ల పద్మ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణకు కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రత్తిపాటి భాస్కర రావుతోపాటు మరో ఇద్దరు కార్మికులను సన్మానించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు పెరుమాళ్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ తోకల నాగరాజు, ఎలికే రాంబాబు, దాకరపు నాగరాజు, చెన్నంశెట్టి శేషు, నంద కిషోర్ పాల్గొన్నారు.

### బాబా సన్నిధిలో భక్తుల కోలాహలం

పామర్రు: స్థానిక సాయినగర్‌లోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో గురువారం శ్రావణ ఏకాదశి కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బాబాకు విశేషంగా, అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 300 మంది అన్నప్రసాదం స్వీకరించారు. పూజలను ఆలయ అర్చకుడు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ధర్మకర్త తమ్మా వినోద్ పేర్కొన్నారు. షిర్డీ సాయి భక్త సమాజ సభ్యులు సాయి, మల్లికార్జునరావు, రాధాకృష్ణ, గోపాలకృష్ణ తదితర భక్తులు పాల్గొన్నారు.

### నూతన చైర్మన్లు పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలి

మండవల్లి: నూతనంగా ఎన్నికైన పాఠశాల చైర్మన్లు, ఉప చైర్మన్లు అభివృద్ధికి పాటు పడాలని కూటమి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, నారగాని నాగేశ్వరరావు కోరారు. భైరవపట్నంలో ఇటీవల ఆయా పాఠశాలలకు నూతనంగా ఎన్నికైన చైర్మన్లను గురువారం ఘనంగా సన్మానించారు. ఎన్డీఏ నాయకులు సురేష్ బాబు, ముళ్ళపూడి సత్తిబాబు, కె.కోటేశ్వరరావు, రాజేష్, శివయ్య పాల్గొన్నారు.

### ఘనంగా భగవతీ అమ్మవారి జన్మదినం

ముదినేపల్లి రూరల్: పరంజ్యోతి మానవ సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ భగవతీ పద్మాతి అమ్మవారి జన్మదినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పేద గర్భిణులకు సీమంతం చేశారు. లక్ష్మీ విగ్రహాలతో పూజలు చేసి, బ్రాహ్మణ దంపతులకు వస్త్ర దానం చేశారు.

# మహనీయుల త్యాగాలు మరువలేం



పతాక వందనం చేస్తున్న న్యాయమూర్తి జి. సుబ్రహ్మణ్యం



పతాక వందనం చేస్తున్న ఆర్డీఓ పి. పద్మావతి, ఇతర అధికారులు, సిబ్బంది



మొవ్వ మండలం భట్లపెనుమర్రులో జాతీయ పతాకాలతో విద్యార్థులు



మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ, జెడ్పీటీసీలు



గుడివాడ టీడీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ వల్లభనేని, ఎమ్మెల్యే రాము

గుడివాడ టౌన్: మహనీయుల త్యాగాలు మరువలేమని అతిథులు చెప్పారు. వాడవాడలా గురువారం స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏలూరు రోడ్డులోని కోర్టు ప్రాంగణంలో 11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.లక్ష్మీ నారాయణ, జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి, మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి సుధారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

● స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ పద్మావతి జెండాను ఎగురవేసి పతాక వందనం చేశారు.

● స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి. బాలసుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

● స్థానిక ఎన్జీటీస్ హోమ్‌లో అసోసియేషన్ గుడివాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫరీద్ బాషా, జి. రాజేంద్ర ప్రసాద్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఎన్జీఓలు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ ఆధ్వర్యాన స్థానిక మార్కెట్ సెంటర్‌లోని గాంధీ మండపంలో పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు శొంఠి దామోదరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

● బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ రాజబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంగదాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక గౌతమ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో ప్రిన్సిపాల్స్ ఎం. సత్యారామ్, పి. లక్ష్మీప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రిన్సిపాల్స్ కె.జ్యోతి, ప్రశాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యాలయ పాఠశాలలో జరిగిన వేడుకల్లో భారత నావికాదళంలో అధికారిగా పనిచేస్తున్న గుడాల లోకేష్ వరప్రసాద్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ బొప్పన విజయభాస్కర్ సత్కరించారు.

● స్థానిక విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో పాఠశాల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధ, డీన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని ఏఎన్నార్ కళాశాల, వీకేఆర్ అండ్ వీఎన్‌బీ, ఇంజినీరింగ్ కళాశాల, కేటీఆర్ మహిళా కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

భట్లపెనుమర్రు(మొవ్వ): జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మస్థలమైన మొవ్వ మండలం భట్లపెనుమర్రులో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మట్టా ఇందిర, ఉపసర్పంచ్ చలసాని వెంకటరత్నం, ఈవో దేగల ఝాన్సీల ఆధ్వర్యంలో విద్యార్థులు తిరంగారన్ చేశారు. కూచిపూడి భాగవతుల మేళం ఆధ్వర్యాన కూచిపూడిలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల వేడుకలు చేశారు

గుడివాడరూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ గద్దె పుష్పవాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో త్రినాథ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. గుడివాడ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద డీఎస్పీ పి.శ్రీకాంత్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి జెండా వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.రామకోటేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ కార్యాలయం వద్ద ఎస్ఐ ప్రసాద్, వెలుగు కార్యాలయం వద్ద వెలుగు ఏరియా కోఆర్డినేటర్ డీటీ సుందరరావు, గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎన్.చంటిబాబు, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏడీఏ రమాదేవి, ఏవో బి.అనంతలక్ష్మిలు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో విజయఫ్లోరెన్స్, మండల పశు సంవర్ధకశాఖ కార్యాలయం వద్ద పశు వైద్యుడు డాక్టర్ వేణులు జెండాను ఆవిష్కరించి మహనీయుల త్యాగాలను వివరించారు. పలు పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు.



తాడంకి సచివాలయం వద్ద..

### పామర్రులో..

పామర్రు: స్థానిక టీడీపీ, జనసేన పార్టీ కార్యాలయాల్లో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్‌రాజా జెండా వందనం చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్ సీపీ కార్యాలయంలో**

స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, కారుమంచి నాగ మల్లేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

● స్థానిక అరండల్‌పేట–2 ప్రాథమిక పాఠశాలలో మానవత సభ్యుల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మానవత జిల్లా కార్యదర్శి శీతాల ప్రసాద్, రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్, హెచ్‌ఎం మృదుల తదితరులు పాల్గొన్నారు.



పామర్రులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

● అడ్డాడ గ్రామంలోని శ్రీ అరవింద విజ్ఞాన విహార పాఠశాల ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులచే మార్చిఫాస్ట్‌ను వీధుల్లో నిర్వహించారు. పామర్రు ఎంఈవో–2 పద్మవాణి, పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ రమణమూర్తి, పాఠశాల కరెస్పాండెంట్ ఎ.నాగార్జున రాజు తదితరులు పాల్గొన్నారు.



పామర్రు పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న అనిల్‌కుమార్

**ఘనంగా వేడుకలు**

గుడివాడరూరల్: గుడివాడ టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలసి ఎంపీ వల్లభనేని బాలశౌరి స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత ఎంపీ, ఎమ్మెల్యేలు కూటమి నాయకులతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బీజేపీ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, అధికారులు, ఎంపీటీసీలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈవోపీఆర్డీ దూలం లక్ష్మీనారాయణ, ఎంఈవో కె.నరేష్ కుమార్, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో తిరంగా ర్యాలీ నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కుసుమకుమారి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెనుమత్స రాధిక, పీహెచ్‌సీలో డాక్టర్ సాయిప్రసన్న, పీఎస్‌లో రైటర్ రవి కుమార్, వాసవీ ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త శేష శ్రీనివాసరావు, నెహ్రూ విగ్రహం వద్ద వాసవీక్లబ్ జోనల్ చైర్మన్ తమ్మన ఉమామహేశ్వరరావు జాతీయ పతాకాలను ఎగరవేసి స్వీట్లు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, పీఆర్ ఏఈఈ రాఘవరావు పాల్గొన్నారు.

● పెనమకూరు జెడ్పీ పాఠశాలలో 'పది'లో అత్యధిక మార్కులు సాధించి మండలంలోనే ప్రథమస్థానంలో నిలిచిన మత్తే వెంకట కిరణ్‌కుమార్‌ను రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి శాలువా కప్పి జ్ఞాపికను బహూకరించారు.

మండవల్లి: గాంధీ సేవాశ్రమం, గ్రామ సచివాలయం, పోస్టాఫీస్, రైల్వే స్టేషన్, హైస్కూల్, అయ్యవారి రుద్రవరం, పెరికెగూడెం, కానుకొల్లు, మొఖాసాకలవపూడి, భైరవపట్నం, లింగాల తదితర గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక గాంధీ సేవాశ్రమంలో సర్పంచ్ మెండా ఝాన్సీ జెండా ఆవిష్కరించారు. ఎన్డీఏ నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, ముళ్లపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

**వినూత్న రీతిలో దేశాభిమానం**

గుడివాడ టౌన్: ఓ వీరాభిమాని వినూత్న రీతిలో దేశాభిమానాన్ని చాటుకున్నారు. పట్టణానికి చెందిన ఉంగరాల వెంకట శేషగిరిరావు తన మోపెడ్‌ను జాతీయ జెండాలతో రథంగా మార్చి భారతమాత, భారతదేశ చిత్రపటాలను అలంకరించి వందేమాతరం, జనగణమన వంటి జాతీయ గీతాలతో పాటు పలువురు ప్రముఖులు పాడిన దేశభక్తి గీతాలను వినిపిస్తూ పట్టణ పురవీధుల్లో రథాన్ని నడిపారు.

పామర్రు: యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్లో జరిగిన వేడుకల్లో జాతీయ నాయకుల వేషధారణల్లో విద్యార్థులు అలరించారు. పలుపోటీలకు న్యాయనిర్ణేతలుగా తెలుగు ఉపాధ్యాయులు రంగవల్లి, అనురాధ వ్యవహరించారు. ఎంఈఓ–2, ఏఎస్ఎం ప్రిన్సిపల్ పూర్ణచంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

● స్థానిక చిన్న పాల కేంద్రం వద్ద జాతీయ జెండాను అధ్యక్షులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో ఆరేపల్లి శ్రీనివాసరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు ఏఏఎస్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఎస్‌బీఐ మేనేజర్ బి.వెంకటరమణ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనా సాతులూరి తదితరులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొడాలి సురేష్ జెండా వందనం చేశారు. అంగలూరు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు రూ.53వేల విలువైన నోట్ పుస్తకాలు, బీరువాలు, మంచినీటి డ్రమ్ములను కెనరా బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకుడు చిలుముల అభయాంజనేయ స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టారు. కార్యక్రమాన్ని ఆ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి వీవీఎస్ఎస్ హరివర్మ చేతుల మీదుగా నిర్వహించారు. యూనియన్ నేతలు శ్రీకాంత్, సత్యనారాయణ, ప్రఫిల్ కుమార్, వంశీ, ఉపాధ్యాయుడు శుభాకరావు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: కైకలూరు కోర్టులో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి, జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి ఎం.శివకిరణ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సమీప బీసీ హాస్టల్‌లో సీనియర్ సివిల్ జడ్జి జెండా ఆవిష్కరించి, విద్యార్థులకు స్వాతంత్య్రోద్యమ ఘట్టాలను వివరించారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు వేంపాటి సాయి సత్యనారాయణ, హాస్టల్ వార్డెన్ రవి, న్యాయవాదులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ వరహాపట్నం, కైకలూరు పెద్ద మసీదు, ఆటపాక బాబులు గ్రానైట్స్, ట్రావెలర్స్ బంగాళా, మండల పరిషత్ కార్యాలయం, కైకలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పంచాయతీ కార్యాలయం, గాంధీబొమ్మ సెంటర్, ఓరియంటల్ స్కూల్, మాత ఇంగ్లీష్ మీడియం స్కూల్, విద్యాంజలి జూనియర్ కాలేజీ, మానవత స్వచ్ఛంద సంస్థ, వ్యవసాయ మార్కెట్ యార్డు, కైకలూరు కార్ ట్రావెల్స్ అసోషియేషన్, కోరుకొల్లులో పీహెచ్‌సీ, హైస్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కైకలూరు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కలిదిండి పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. పెన్షనర్ల కార్యాలయం, పోలీసు, రెవెన్యూ, అటవీశాఖ, అగ్నిమాపక, పాఠశాలలు, ప్రైవేట్ కళాశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వేంపాటి విష్ణురావు, తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి**

మండవల్లి: విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని కూటమి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్ అన్నారు. 2023–2024 విద్యా సంవత్సరంలో 'పది'లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మరడాని సాయి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఎస్.అభిరామ్, బొల్లింపల్లి కృష్ణారావు, ఎం.వివేక్‌లకు బి.కొండయ్య నగదు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తున్న దుర్గాప్రసాద్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

కైకలూరు: అమరవీరుల స్ఫూర్తిని నేటితరం అందిపుచ్చుకోవాలని వైఎస్సార్ సీపీ మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. కైకలూరు పార్టీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన వేడుకల్లో డీఎన్నార్ జాతీయ పతాకం ఎగరేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉచ్చుల రాజు, ఎంపీటీసీలు తమ్మిశెట్టి లక్ష్మీ, పట్టపు బాలమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యాంసుందర్, పార్టీ నాయకులు నల్లగంచు బాబులు, పంజా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్‌లో..



జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు



దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



కైకలూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద..

### పమిడిముక్కలలో.



పమిడిముక్కల: పమిడిముక్కల సర్కిల్ కార్యాలయంలో సీఐ కిషోర్‌బాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నవీన్‌కుమార్, తాడంకి సచివాలయంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చీలి విఠల్‌పాల్, ఎంఈఓ శ్రీనివాస్, ఈఓఆర్డీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సచివాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో యాజమాన్య కమిటీ చైర్మన్లు పతాకావిష్కరణ చేశారు.



కైకలూరు కోర్టు వద్ద జెండాకు వందనం చేస్తున్న సీనియర్, జూనియర్ జడ్జిలు



కైకలూరు పెన్షనర్ల కార్యాలయం వద్ద..



గుడ్లవల్లేరులో జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



అంగలూరులో విద్యార్థులకు నోట్సులు పంపిణీ చేసిన హరివర్మ



ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద వేడుకల్లో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు



పెయ్యేరు పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలు



తోట్లవల్లూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి



గాంధీ సేవాశ్రమంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ ఝాన్సీ



అలంకరించిన వాహనంతో శేషగిరిరావు

## హైస్కూల్‌కు మైక్‌సెట్ బహూకరణ

జమీదగ్గుమిల్లి(పామర్రు): హైస్కూల్‌కు దాతల సహకారంతో మైక్ సెట్‌ను బహూకరించడం అభినందనీయమని జెడ్పీటీసీ కె.స్వరూపరాణి పేర్కొన్నారు. జమీదగ్గుమిల్లి హైస్కూల్లో దాతలు గురువారం మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు వెన్నా ఉదయ్‌భాస్కర్, ఎం.వీరబాబు పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామనడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ కె.చంద్రశేఖరరావు విద్యార్థులకు భోజనం ప్లేట్లను బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కె.సుబ్బారావు, ఉప సర్పంచ్ కె.భారతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ టి.నాగ దుర్గ, పోలవరం వెల్ఫేర్ ట్రస్టు ఫౌండర్ వెన్నా ఉదయ్‌భాస్కర్, ఎం. వీరబాబు, హెచ్ఎం హను ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



జమీదగ్గుమిల్లి హైస్కూల్‌కు మైక్ సెట్‌ను బహూకరిస్తున్న దాతలు

–గ్రామంలోని శాఖ గ్రంథాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని గ్రంథాలయ అధికారి వి నాగ సురేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయవరపు శాంత కుమారి, ఎంపీటీసీ ఎర్నేని అరవిందబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత

గుడివాడరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రోత్సహించడానికి కెనరా బ్యాంక్ ముందుంటుందని బ్యాంక్ చీఫ్ మేనేజర్ బి.పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఏటా మాదిరిగానే గుడివాడ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యా దీవెన పథకంలో భాగంగా పట్టణంలోని ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను గురువారం అందజేశారు. 5,6,7 తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ముగ్గురు విద్యార్థినిలు ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున రూ.9వేలు, 8,9,10 తరగతుల్లో ప్రతిభ కనబరుస్తున్న ముగ్గురు విద్యార్థినిలకు రూ.5వేలు చొప్పున రూ.15వేలు వెరసి రూ.24వేలు స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేశామని చీఫ్ మేనేజర్ పవన్‌కుమార్ తెలిపారు. బ్యాంక్ సీనియర్ మేనేజర్ టి.నాగరాజు, బ్యాంక్ అధికారులు, పీఈటీ మడకా ప్రసాద్ పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్‌లు అందజేసిన చీఫ్ మేనేజర్ పవన్‌కుమార్, ఎస్ఎం నాగరాజు